# అభ్యుదయ కవిత్వం

1. భావకవిత్వంపై తిరుగుబాటుగా వచ్చిన ఉద్యమం?

జ. అభ్యుదయ కవిత్వోద్యమం

2. 'అభ్యుదయం' అనే పదానికి అర్థం?

జ. మంగళం, శుభం, ప్రగతి శీలం

3. అభ్యుదయమనే పదాన్ని సమానార్థమైన ఆంగ్లపదం?

జ. ప్రోగ్రెస్

4. భారతీయ అభ్యుదయ రచయితల సంఘం ఎప్పుడు ఏర్పడింది?

జ. 1935లో(అలహాబాద్)

5. అఖిల భారత అభ్యుదయ రచయితల ప్రథమ మహాసభ ఎక్కడ, ఎప్పుడు జరిగింది?

జ. లక్నోలో(1936 ఏప్రిల్ 9)

6. ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం ఎప్పుడు ఏర్పడింది?

జ. 1943లో

7. ఆంధ్ర అభ్యుదయ రచయితల ప్రథమ మహాసభకు అధ్యక్షులు?

జ. 1943 తెనాలిలో

8. ఆంధ్ర అభ్యుదయ రచయితల ప్రథమ మహాసభకు అధ్యక్షులు?

జ. తాపీ ధర్మారావు

9. అభ్యుదయ కవిత్వోద్యమ ఆవిర్భావానికి ముందే అభ్యుదయ దృక్పథంతో రచనలు చేసిందెవరు?

జ. శిష్ట్లా ఉమామహేశ్వరరావు, పఠాభి, శ్రీశ్రీ, శ్రీరంగం నారాయణ బాబు

10. వచన కవితకు ఆద్యుడు?

జ. శిష్ట్లా

11. 'నవమి చిలుక, విష్ణు ధనువు' ఎవరి రచనలు?

జ. శిష్ట్లా

12. 'ఫిడేలు రాగాల డజను' అనే గేయసంపుటి?

జ. పఠాభి

13. 'నా వచన పద్యాలనే దుడ్డు కర్రలతో పద్యాల నడుములు విరగదంతాను' అన్నది?

జ. పఠాభి

14. 'రుధిర జ్యోతి' అనే కవితా సంపుటి ఎవరిది?

జ. శ్రీరంగం నారాయణబాబు

15. శ్రీశ్రీ మహాప్రస్థానం కవితా సంపుటి ఎప్పుడు వెలువడింది?

జ. 1950

16. మహాప్రస్థానానికి పీఠికగా యోగ్యతా పత్రం రాసింది?

జ. చలం

17. మహాప్రస్థానం ఎవరికి అంకితమిచ్చారు?

జ. కొంపల్లి జనార్దనరావు

18. 'జయభేరి' ఎవరి రచన?

జ. శ్రీశ్రీ

19. 'నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి...'అన్న శ్రీశ్రీ రచన?

జ. జయభేరి

20. 'పదండి ముందుకు పదండి తోసుకు పోదాం పోదాం పైపైకి' అన్నది?

జ. శ్రీశ్రీ

21. శ్రీశ్రీ 'మహాప్రస్థానం' మొదట ఏ పత్రికలో ప్రచురితమైంది?

జ. జ్వాల

22. శ్రీశ్రీ ఏ రచన అభ్యుదయ కవిత్వానికి మేనిఫెస్టో వంటిది?

జ. ప్రతిజ్ఞ

23. 'వజ్రాయుధం' ఎవరి రచన?

జ. సోమసుందర్

24. 'ఒక వీరుడు మరణిస్తే వేల కొలది ప్రభవింతురు' అన్నది?

జ. సోమసుందర్

25. 'వచ్చాను వచ్చాను వ్యాస సంతతివాణ్ణి' అన్నది?

జ. అనిసెట్టి సుబ్బారావు

26. అనిసెట్టి రచించిన ప్రముఖ అభ్యుదయ కావ్యం?

జ. అగ్నివీణ

27. రెంటాల గోపాలకృష్ణ రచించిన అభ్యుదయ కావ్యాలు?

జ. సంఘర్షణ, సర్పయాగం

28. 'ఉదయిని' అనే కావ్యం ఎవరిది?

జ. గంగినేని వెంకటేశ్వరరావు

29. గెరిలా వీరులనుద్దేశించి 'ఇక్కడ కావు ముళ్ల తీసేది నడువు కామ్రేడ్' అన్నది?

జ. గంగినేని

30. 'శంఖారావం' రచన ఎవరిది?

జ. గజ్జెల మల్లారెడ్డి

31. 'తెలుగునాట భక్తిరసం తెప్పలుగా పారుతోంది' అన్నది?

జ. గజ్జెల మల్లారెడ్డి

32. 'విషాద భారతం' రచించింది?

జ. సి. విజయలక్ష్మి

33. 'అరుణరేఖలు' రాసింది?

జ. తెన్నేటి సూరి

34. 'చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా....'అన్నది?

జ. వేములపల్లి శ్రీకృష్ణ

35. నయాగరా కవులు?

జ. కుందుర్తి, ఏల్చూరి, బెల్లంకొండ

SAKSHI

36. అభ్యుదయ యుగంలో అచ్చయిన తొలి కావ్యం?

జ. నయాగారా(1944లో)

37. 'భగవంతుడికి బహిరంగ లేఖ' అనే కవితా ఖండిక ఎవరిది?

జ. కుందుర్తి ఆంజనేయులు

38. 'కుందుర్తి ఆంజనేయులు' బిరుదు?

జ. వచన కవితా పితామహుడు

39. 'శ్మశానం' ఎవరి రచన?

జ. బెల్లంకొండ రామదాసు

40. 'ప్రపంచం ఒక లంకా నగరం బ్రతుకొక అశోక వృక్షం' అన్నదెవరు?

జ. బెల్లంకొండ రామదాసు

SAKSHI